క్లుప్తంగా

నాడు-నేడు పనుల పరిశీలన

వేపాడ: మండలంలో సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'నాడు-నేడు' పనులను ఎంఈఓ బాలభాస్కరరావు శుక్రవారం పరిశీలించారు. ఫర్నీచర్ వర్కు, తలుపులు, ద్వారబంధాలు, విద్యుత్ వైరింగ్, టైల్స్, మరుగుదొడ్లను పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్ఎం బీవీఏ రాజుకు సూచించారు.

నానో యూరియా వినియోగం మేలు

గుర్ల: రైతులు నానో యూరియాను వినియోగించాలని ఏఓ ఎం.తిరుపతిరావు సూచించారు. మండలంలోని గుజ్జింగివలసలో నానో యూరియా వినియోగంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియాకు బదులు నానో యూరియా వాడాలని సూచించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఎదుగుదల

మెంటాడ(గజపతినగరం రూరల్): కౌమార దశలో ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ అన్నారు. కళాశాలలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'కౌమారదశ-పౌష్టికాహారం పాత్ర'పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించొచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మాధవరావు, పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

వరి పొట్టదశలో పొటాష్ వేసుకోవాలి

చీపురుపల్లి రూరల్: వరిపంట పొట్ట దశలో పొటాష్‌ను తప్పనిసరిగా వేసుకోవాలని వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకు సూచించారు. మండలంలోని కర్లాం గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు డా.లక్ష్మణరావు, డా.ఎం.స్వాతి, డా.ఎం.సలామ్, మండల వ్యవసాయాధికారి సీహెచ్ రఘునాథ్‌తో కలిసి గ్రామంలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలను పరిశీలించారు. వాటిని ఆశించే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వీఏఏ రాఘవ, స్థానిక నాయకులు బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ పాల్గొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలి

గంట్యాడ: లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ సాధికారిత అధికారి బి.శాంతకుమారి అన్నారు. మండలంలోని నరవ అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌష్టికాహార పంపిణీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆ తరువాత గర్భిణులకు టేక్‌హోమ్ రేషన్ (టీహెచ్ఆర్) పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాల్లో ఉండాలని సూచించారు. బోనంగిలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆమె వెంట సీడీపీఓ ఉమాభారతి, నోడల్ ఆఫీసర్ విజయకుమారి తదితరులు ఉన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

వేపాడ: మండలంలో బక్కునాయుడుపేట గ్రామానికి చెందిన మంచిన అవతారం అనారోగ్యంగా బాధపడుతుండటంతో అదే గ్రామానికి చెందిన 'మన బక్కునాయుడుపేట-మన బాధ్యత సేవా సంఘం' సభ్యులు శుక్రవారం గాజువాక వెళ్లి బాధితుడికి రూ.12,716లు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన అవతారం లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకున్నారు. వైద్యఖర్చుల కోసం సేవా సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో బాధితుడికి ఆర్థికసాయం అందచేసారు.

చందలూరులో పశువైద్య శిబిరం

లక్కవరపుకోట: మండలంలోని చందులూరు గ్రామంలో ఎల్.కోట పశువైద్య కేంద్రం వైద్యాధికారి కె.గాయిత్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 పశువులకు చూడి తనిఖీలు, కృత్రిమ గర్భదారణ ఇంజెక్షన్లు, ఎదకిరాని పశువులకు వైద్యం అందించినట్లు ఆమె తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధులపై, పశుసంవర్ధకశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై పాడిరైతులకు అవగాహన కల్పించారు.

సుస్థిర జీవనోపాధి పొందాలి

గంట్యాడ: వైఎస్సార్ చేయూత పథకం లబ్ధిదారులు సుస్థిర జీవనోపాధులు ఏర్పాటు చేసుకోవాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో చేయూత లబ్ధిదారులకు జీవనోపాధులపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డెయిరీ యూనిట్లు, గొర్రెలు, మేకల పెంపకం, పేపర్ ప్లేట్స్, ఆయిల్ మిల్లు, పిండి మిల్లులు వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు చినబాబు, గౌరీశ్వరి, ముత్యాలనాయుడు, అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

• ఆత్మీయ స్వాగతం

జిల్లా కేంద్రంలోని గాజులరేగ ప్రాంతంలో రూ. 500 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విజయనగరం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. - సాక్షి ఫొటోగ్రాఫర్



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలం కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు జె.ఢిల్లీశ్వరరావు, ఎ.రవిరాజు, కె.దుర్గాప్రసాద్, జి.చైతన్య, ఎం.ఉజ్వల, పి.స్వప్న, జె.వెన్నల, పి.ప్రియదర్శిని రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. విజయనగరంలోని రాజీవ్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్-17 విభాగంలో వీరంతా సత్తాచాటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం పీవీ బాబూరావు, పీడీ రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభం



కొత్తవలస: ముసిరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



వేపాడ: మాట్లాడుతున్న ఎంపీపీ సత్యవంతుడు



లక్కవరపుకోట: చందులూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేని పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



మెంటాడ: సర్వేలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ తవుడు, తదితరులు

వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ధరణి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏవిధంగా అయితే విజయవతం చేశారో అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు. వైద్యాధికారి ధరణి మాట్లాడుతూ.. వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించాలని సూచించారు. ఈ నెల 30 నుంచి అక్టోబరు 20 వరకు ప్రతీ సచివాలయం పరిధిలో వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రసన్నకుమార్, ఎంఈఓ బాలభాస్కరరావు, సీహెచ్ఓ ఆంజనేయులు, హెస్ఎస్ రమణ, జేసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఇంటింట సర్వేను వియ్యంపేట పీహెచ్‌సీ పరిధి ముసిరాం గ్రామంలో శుక్రవారం చేపట్టారు. జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ సర్వేను ప్రారంభించారు. ఏఎన్ఎంలు, వలంటీర్లు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకుని ప్రభుత్వ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంపీడీఓ వై.పద్మజ, డాక్టర్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: మండలంలోని చందులూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ వలంటీర్లకు సర్వే నిర్వహించాల్సిన తీరును వైద్యాధికారి మురళీకృష్ణ సమగ్రంగా వివరించారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్లి సర్వే పక్కాగా నిర్వహించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృషి చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ యడ్ల కిశోర్‌కుమార్, ఎంపీడీఓ జి.జ్ఞానేశ్వరరావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మెంటాడ (గజపతినగరం రూరల్): సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పేదల ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందని జెడ్పీటీసీ గార తవుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఇంటింటి సర్వేను శుక్రవారం ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఈ నెల 30 నుంచి నిర్వహించే వైద్యశిబిరాల్లో ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు.

గంట్యాడ: జనగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఎంపీపీ పీరుబండి హైమావతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, సర్పంచ్‌లు, గృహసారథులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో 7 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, శస్త్రచికిత్సలు అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయిస్తారని తెలిపారు.

పేదల సంతోషమే సీఎం జగన్ లక్ష్యం



లబ్ధిదారునికి సంక్షేమ లబ్ధిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

• ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం సంతోషంగా ఉండాలి, ఆర్థికంగా ఎదగాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మేజర్ పంచాయతీలో సచివాలయం-2 పరిధిలో శుక్రవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అమ్మ ఒడి, చేయూత, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యాకానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, పింఛన్ కానుక, జగనన్న కాల నీలు, కులవృత్తుల వారికి ఆర్థిక సాయం ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వలంటీర్ల ద్వారా అర్హుల ఇంటి వద్దకే చేరవేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి మీ అందరి ఆశీస్సులు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పినిశెట్టి వెంకటరమణ, మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జ్ వి.సతీష్, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కె.భారతి, కె.ఈశ్వరి, గనివాడ శ్రీను, ఎంపీటీసీ కె.అప్పయ్య, వీఆర్‌పేట సర్పంచ్ మంచిన శివకోటి, నాయకులు ఆవాల కృష్ణ, చింతల నారాయణమూర్తి, మోపాడ కోటి, రంది అనంత్, ఈశ్వర అప్పలనాయుడు, సరిపల్లి గణేష్, అప్పలసత్యం, ఎస్.నాగరాజు, బి.సంతోష్, ఎస్.గణేష్, ఎన్.శ్రీను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు తుమ్మికాపల్లిలో..

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి



ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాపాక కృష్ణమూర్తి, ప్రజాప్రతినిధులు

దత్తిరాజేరు: ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్ సీపీ విజయం కోసం బాధ్యతగా పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన రాపాక కృష్ణమూర్తికి ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన రాపాక కృష్ణమూర్తితో పాటు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు శుక్రవారం సాయంత్రం విజయనగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు నాయకులు బోడసింగి సత్తిబాబు, తలారి శ్రీను, పలు గ్రామాల నాయకులు ఉన్నారు.

అభాగ్యులకు అండగా ప్రభుత్వం



సత్యవతికి పింఛన్ అందజేస్తున్న శ్రీనివాసనాయుడు



వేపాడ: శింగరాయి సచివాలయంలో కొత్త పింఛన్లు అందచేస్తున్న సర్పంచ్, తదితరులు

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభాగ్యులకు అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. పట్టణంలోని కస్పావీధిలో నివాసం ఉంటున్న తాలాబత్తుల సత్యవతికి దివ్యాంగ పింఛన్ మంజూరు కావడంతో శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్ అందిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పతివాడ రాజారావు, ముజీకీర్ మహ్మద్, ప్రభాత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలో శింగరాయి గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను స్థానిక సచివాలయంలో సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ, గ్రామపెద్ద దుల్ల సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌కు మీరంతా అండగా నిలవాలని కోరారు.

163 మందికి వైద్య సేవలు


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలం కుమరాం గ్రామంలో ఎంపీటీసీ రఘుమండ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 163 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 54 మందికి మెరుగైన వైద్యం అవసరమని గుర్తించి వారిని ఆస్పత్రికి రిఫర్ చేశారు.

మోక్షగుండం సేవలు చిరస్మరణీయం

దేశం గర్వించదగిన ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పారని, ఆయన పుట్టినరోజును ఇంజినీర్స్ డేగా జరుపుకోవడం ఆయనకు మనం ఇచ్చే గౌరవమని పలువురు వక్తలు కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకొని దేశం గర్వించే స్థాయికి ఎదగాలని సూచించారు. - సాక్షి నెట్‌వర్క్



లక్కవరపుకోట: బెహరా కాలేజీలో ఇంజినీరింగ్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ రామసుబ్బారావు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీటీ రమేష్, తదితరులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి అవంతి ఇంజినీర్స్‌డే వేడుకల్లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.జాషువాజయప్రసాద్

క్రీడలతో మానసిక ఉల్లాసం

గంట్యాడ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. మండలంలోని బుడతానపల్లి గ్రామంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తాయన్నారు. జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఎంపీటీసీ వర్రి అర్జునమ్మ, సర్పంచ్ అలమండ వాణి తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి రూరల్(గరివిడి): విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని, క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ వాకాడ శ్రీనువాసరావు అన్నారు. గరివిడి శ్రీరాం జూనియర్ కళాశాల ఆవరణంలో జరిగిన స్కూల్‌గేమ్స్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.భాస్కరరావు, ఎంఈఓ పి.రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, బమ్మిడి కార్తీక్, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

శృంగవరపుకోట: పట్టణంలోని జియో(గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్) సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానిక మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వాణి చేతులమీదుగా విగ్రహాలను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే విజయం చేరువ

బొండపల్లి: ప్రతీ విద్యార్థి మానసిక ఒత్తిడిని జయించి అనుకున్న లక్ష్యం వైపు మనస్సును లగ్నం చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మానసిక వైద్యనిపుణులు మౌనిక తేజశ్వని సూచించారు. మండల కేంద్రంలోని అక్షర పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం మానసిక ఒత్తిడిని ఏవిధంగా అధిగమించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైకాలజిస్టు సి.హెచ్.రాజు, హెల్త్ సూపర్‌వైజరు ఎస్.ఎ.భాషా, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

జామి: వ్యాపారులు సకాలంలో పన్నులు చెల్లించడంతో పాటు రిటర్న్స్ దాఖలు చేసి ప్రభుత్వానికి సహకరించాలని విజయనగరం వాణిజ్య పన్నులశాఖ సహాయ కమిషనర్ గంటనపల్లి అచ్చయ్య అన్నారు. మండల కేంద్రమైన జామిలో కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం జీఎస్టీ చట్టంలోని మార్పులపై వర్తకులకు, అకౌంటెంట్లకు అవగాహన కల్పించారు. లైసెన్స్ రిజిస్ట్రేషన్ తీసుకునేవారికి పాటించాల్సిన నిబంధనలు, రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యాపారుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండండి

బొండపల్లి: విద్యార్థులు జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని ఎస్సీసీ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ సూచించారు. మండలంలోని రాచకిండాం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు జంక్‌ఫుడ్ తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలతో పాటు, రక్తహీనత నివారణ, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలల హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు. పిల్లలు ఎక్కువగా ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

బొండపల్లి: మండలంలోని వెదురువాడ గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయంతో పాటు, కొత్తపాలెం గ్రామంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శనివారం ఉదయం ప్రారంభిస్తారని ఎంపీపీ చల్లా చలంనాయడు తెలిపారు. అనంతరం కొత్తపాలెం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు హాజరవుతారని వెల్లడించారు.

మహిళా మార్ట్ సందర్శన

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్టును నాబార్డు టీం డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు మేనేజర్ నాగార్జున, డీఆర్‌డీఏ ఏపీడీ కె.సావిత్రి శుక్రవారం సందర్శించారు. మార్టు నిర్వహణ ఎలా ఉందని మహిళా మార్టు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సభ్యులంతా సమన్వయంతో మార్టును నడుపుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, డీపీఎం రవి, ఏపీఎం ఎల్.పద్మజ ఉన్నారు.